www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 6 ఏప్రిల్ 2024



బాబూ జగ్జీవన్‌రామ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు

బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ హరినారాయణన్ అన్నారు. నగరంలోని జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టరేట్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ లవన్న పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. అనేక పదవులను సమర్థవంతంగా నిర్వహించి దేశానికి గొప్ప పరిపాలన అందించారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఆ మహనీయుని ఆశయ సాధన కోసం దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ ఓ శర్మ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్

నేతలకు దిశా, నిర్దేశం ఏదీ..?

..జగన్ పిలుపు కోసం ఎదురుచూపు
..రోజంతా నగరంలో విశాంత్రి
..వైఎస్ భారతిరాకతో ఎవరికీ నో ఎంట్రీ
..నేడు రోడ్‌షో, కావలిలో సిద్ధం సభ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం అంతా విశాంత్రి తీసుకున్నారు. నగరంలోని నారాయణ ఇంజనీరింగ్ కాలేజీకి ఎదురుగా ఉన్న స్థలంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఏడు రోజులు బస్సు యాత్ర నిర్వహించిన ఆయన గురువారం రాత్రి నగరానికి చేరుకున్నారు. పలువురు వైసిపి నేతలు ఆయ నకు స్వాగతం పలికారు. ఆయన సతీమణి వైఎస్ భారతిరెడ్డి శుక్రవారం నగరానికి చేరుకున్నారు. వైసిపి నేతలకు ఎవరికీ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని తెలిసింది. పార్టీ రాష్ట్ర కార్యాలయం, బిజినెస్ వ్యవహారాలు మాత్రమే చర్చించినట్లు సమాచారం. నేతలు ఆయన పిలుపు కోసం ఎదురుచూసినా ఎవరికీ అవకాశం దక్కలేదు. నేడు ఉదయం 9 గంటలకు రోడ్ షో ప్రారం భించి, మధ్యాహ్నం 3 గంటలకు కావలిలో సిద్ధం సభలో పాల్గొంటారు. అనం తరం ఒంగోలు జిల్లాకు బయల్దేరి వెళతారు.

విశ్రాంతి గృహం వద్ద ఉన్న కార్లు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు కోసం వైసిపి నేతలు ఎదురుచూసినా ఎవరికీ అవకాశం దక్కలేదు. ముఖ్యమంత్రి హోదాలో ఒక రోజు, రెండు రాత్రులు ఇక్కడే బసచేశారు. నగరంలోని నారాయణ ఇంజినీరింగ్ కాలేజీకు ఎదురుగా ఉన్న స్థలంలో ప్రత్యేక టెంట్‌లో ఆయన బస చేశారు. గురువారం రాత్రి 9 గంటలకు ఇక్కడకు రాగానే వైసిపి జిల్లా అధ్యక్షులు పి. చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డితోపాటు పలువురు నేతలు కలిశారు. ఆయన సతీమణి వైఎస్ భారతిరెడ్డి రాకతో శుక్రవారం ఎవరికి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. విశాంత్రి తీసుకున్నారు. అత్యంత కట్టుదిట్టమైన బందోబస్తు మధ్య గడిపారు. జిల్లాలో ఇటీవల వైసిపి నుంచి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ముగ్గురు ఎంఎల్‌ఎలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మేకపాటి చంద్రశేఖం రెడ్డిలు పార్టీని వీడారు. ప్రస్తుతం ఎన్నికలు సాగుతుండడంతో అభ్యర్థుల బలాలు, బలహీనతలు పార్టీ తీసు కోబోయే చర్యలు వంటి అంశాలపై జిల్లా ముఖ్యనే తలను పిలిచి సిఎం మాట్లాడుతారని అందరూ భావించారు. ఏ ఒక్కరికీ అవకాశం దక్కలేదు. కేవలం రోజంతా రాష్ట్ర పార్టీ వ్యవహారాలు, బిజినెస్ అంశాలకు సంబంధించి భార్యా భర్తలు చర్చించుకున్నట్లు సమాచారం. బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా దేశమంతా విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళి అర్పించారు. ముఖ్యమంత్రి క్యాంప్‌చేసిన చోట అలాంటి కార్యక్రమాలు ఏమీ జరిగినట్లు సమాచారం లేదు. కనీసం మీడియాకు ఫొటో కూడా రోజంతా ఏం జరిగిందో బయటకు రానివ్వలేదు. వైసిపి నేతలు , కార్యకర్తలు ఎవరూ జగన్ శిబిరం వైపు కన్నెత్తి చూడలేదు.

నేడు 70 మందికి ఆహ్వానం..!

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలోని 70 మంది ముఖ్యనేతలను కలిసే అవకాశం ఉంది. నియోజకవర్గానికి పదిమంది నేతలను ఆహ్వానించినట్లు సమాచారం. నియోజవర్గ పరిస్థితులపై ఐదు నిమిషాలు మాట్లాడే అవకాశం ఉంది. ఉదయం బస వద్ద కొంత మందితోను, బస్సులో కొంత మంది తోనూ మాట్లాడే అవకాశం ఉందని తెలిసింది. రోజంతా నగరంలోనే ఉన్నా నియోజవర్గ పరిస్థితులపై సమీక్షలు జరపకుండా, కేవలం కంటితుడుపు చర్యలుగా నేతలకు కలుస్తారని సమాచారం. దీనిపై నేతలెవ్వరూ సంతృప్తిగా కనిపించడం లేదు.

నేడు రోడ్‌షో, సిద్ధం సభ

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 9వరోజు మేమంతా సిద్ధం రోడ్‌షో, సభ జరగనుంది. నేడు ఉదయం 9గంటలకు శిబిరం వద్ద నుంచి ప్రత్యేక బస్సులో బయల్దేరుతారు. మెడికవర్ సెంటర్ మీదుగా కోవూరు క్రాస్‌రోడ్డు, సున్నపుబట్టి సెంటర్, తిప్పు, గౌరవరం మీదుగా ఆర్‌ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూల్ వద్దకు చేరుకుంటారు. అక్కడ భోజన విరామం తీసుకుంటారు. అనంతరం కావలి క్రాస్‌రోడ్డు మీదుగా కావలి జాతీయ రహదారి చేరుకొని సాయంత్రం 3గంటలకు సిద్ధం బహిరంగ సభలో పాల్గొంటారు. సభ అనంతరం ఏలూరుపాడు, ఉలవపాడు క్రాస్‌రోడ్డు, సింగరాయ కొండ క్రాస్‌రోడ్డు, ఒగూరు, కందుకూరు, పొన్నలూరు, వెంకుపాళెం మీదుగా జువ్విగుంట క్రాస్ వద్ద రాత్రి బస చేస్తారు.

ప్రచారం చేస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎంను ఆదరించండి

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు చేస్తూ ప్రజాపక్షాన నిలుస్తున్న సిపిఎంను రానున్న ఎన్నికల్లో ఆదరించాలని, నగర నియోజకవర్గానికి పోటీ చేస్తున్న అభ్యర్థికి అత్యధికంగా ఓట్లేసి గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పిలుపు నిచ్చారు. శుక్రవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో 53, 54వ డివిజన్‌ల పరిధిలోని వెంకటేశ్వరపురం, ఇస్లాం పేట ప్రాంతాలల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోని బిజెపి మతవిద్వేషాలను రెచ్చగొడుతుందని, ఈ క్రమంలో మైనార్టీ, క్రిస్టియన్ వర్గాలపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. ఈ దాడులను వ్యతిరేకించాల్సిన టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు తమ స్వార్ధపూరితంగా వ్యవహరిస్తూ రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఈ పార్టీలను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్, వామపక్షాల కూటమిని రానున్న ఎన్నికల్లో ఆదరించాలని, నగర నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి సిపిఎం పోటీ చేస్తుందన్నారు. డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బి.పి నరసింహ మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి ఏడాది క్రమం తప్పకుండా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తామంటూ నమ్మబలికి యువత ఓట్లతో గెలుపొందిన వైసిపి అధికారం చేజిక్కించుకున్న అనంతరం తాను చేసిన వాగ్దానాన్ని విస్మరించిందన్నారు. నగరంలో గత ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు పంపిణీ చేయాలని సిపిఎం పోరాటం చేసిందన్నారు. రానున్న ఎన్నికల్లో నగర నియోజకవర్గానికి పోటీ చేయనున్న సిపిఎం అభ్యర్థిని గెలిపించాలంటూ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, జి.నాగేశ్వరరావు, ఆ డివిజన్ శాఖ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, సిపిఎం, సిఐటియు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల న్యాయవాది

'పులి' బలరామయ్య ఇకలేరు..!

నేడు అంత్యక్రియలు
సిపిఎం రాష్ట్ర, జిల్లా కమిటీ సంతాపం

భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

పేద ప్రజలకు న్యాయపరంగా ఏ కష్టమొచ్చినా తానున్నానంటూ కనిపించే ఒకే వ్యక్తి పులి బలరామయ్య,(86) కమ్యూనిస్టుగా నిబద్ధత, నిజాయతీ కలిగిన న్యాయవాదిగా పేరు తెచ్చుకున్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. నెల్లూరు నగరంలోని రంగనాయకులపేటలో 1938 పులి సంజీవయ్య, పులి చిన్నమ్మలకు పెద్ద కుమారుడుగా పులి బలరామయ్య జన్మించారు. నెల్లూరులోనే బిఎ, బిఎల్ పూర్తి చేసి, అప్పట్లో ప్రముఖ న్యాయవాది రంగనాథం దగ్గర జూనియర్ లాయర్‌గా తన న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. అప్పటి నుంచి సిపిఎంలో ఉంటూ పేద ప్రజలపై ఉండే కేసులు, పార్టీ కేసులను వాదించారు. ఇందుకూరుపేట మండలం, రావుల పొన్నూరు గ్రామానికి చెందిన బుడ్డారెడ్డి శారదమ్మను వివాహం చేసుకున్నారు. ఆయనకు ముగ్గురు సంతానం. కుమారుడు పులి సంజయ్ న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసుకున్నారు. ఇద్దరు కుమార్తెలు బిందు, మాధవి, భార్య శారదమ్మలు ఉన్నారు. సర్వేపల్లి సిపిఎం అభ్యర్థిగా పులి బలరామయ్య పోటీ చేశారు. ఆయన సుమారు 50 మంది జూనియర్ లాయర్లకు అవకాశం ఇచ్చారు. వీరంతా బార్ అసోసియేషన్‌లో ప్రముఖ లాయరుగా కొనసాగుతున్నారు. పది మంది జూనియర్ సివిల్ జడ్జిలుగా తయారు చేశారు. జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో పేదల పక్షాన కేసులు వాదించారు. జిల్లాలోని అత్యధిక కేసులు వాదించిన న్యాయవాదిగా పేరుతెచ్చుకున్నారు. కమ్యూనిస్టు పార్టీ యువజన సంఘంలో తన రాజకీయ జీవితం ప్రారంభించి చనిపోయే వరకూ ఆదర్శ కమ్యూనిస్టుగా జీవించారు. ఆయన మృతి సిపిఎంకు, పేద ప్రజలకు తీరనిలోటు. మరణవార్త తెలియగానే సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, ఎం.మోహన్‌రావు, కె.అజయ్‌కుమార్, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు, తిరకాల దయాకర్, తదితరులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. సిపిఎం జిల్లా కమిటీ సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

నేడు అంత్యక్రియలు

పులి బలరామయ్య అంత్యక్రియలు నేడు జరగనున్నాయి. ఉదయం 10.30 గంటలకు బాలాజీ నగర్‌లోని ఆయన నివాసం నుంచి బయల్దేరి బొడిగాడితోట వద్ద నిర్వహిస్తారని ఆయన కుమారుడు పులి సంజయ్ తెలిపారు.

పులి బలరామయ్య మృతి తీరని లోటు
సిపిఎం రాష్ట్ర కమిటీ సంతాపం

ప్రముఖ న్యాయవాది, సిపిఎం సీనియర్ నేత పులి బలరామయ్య మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం రాష్ట్ర కమిటీ సంతాపం ప్రకటించింది. ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రముఖ న్యాయవాదిగా పేద ప్రజల పక్షాల నిలబడి అనేక కేసులు వాదించడంతోపాటు, సిపిఎం పోరాటాల్లో అగ్రభాగాన నిలిచారన్నారు. కెవిపిఎస్, గౌరవాధ్యక్షులుగా, అనేక సామాజిక ఉద్యమాలకు సలహాదారులుగా ఆయన చేసిన సేవలు వ ం ో ం వ లే ని వ ా ం ో ం . పులి బలరామయ్య సిపిఎంకు పేద ప్రజలకు, చేతివృత్తిదారులకు అనేక కేసులను వాదించి విజయం సాధించారు. జిల్లాలో సిపిఎం నిర్వహించిన అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారు. అనేక కేసులను వాదించి పేద ప్రజలకు శిక్ష పడకుండా కాపాడినటువంటి యోధుడని తెలిపారు. ఆయన మృతికి సంతాపం ప్రకటించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మండలంలోని ఇస్కపాలెం గ్రామం నుంచి 40 టీడీపీ కుటుంబాలు శుక్రవారం మంత్రి కాకాణి సమక్షంలో వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ నుంచి వైసీపీలోకి వరుస చేరికలతో రానున్న ఎన్నికల్లో చంద్రమోహన్ రెడ్డికి పోలింగ్ ఏజెంట్లు కూడా దొరకని పరిస్థితి దాపురించిందని తెలిపారు. తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకే సోమిరెడ్డి కండువాలు కప్పుతూ సంబరపడిపోతున్నారని ఎద్దేవా చేశారు.

మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు పట్టణం 31,32 వార్డులు శుక్రవారం కందుకూరు నియోజకవర్గ టిడిపి,జనసేన,బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు.వార్డులో ప్రతి ఇంటికి తిరుగుతూ తెలుగు దేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో లోని పథకాలను ప్రజలకు వివరిస్తూ, టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుని, నెల్లూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఆదరించాలని కోరారు.కార్యక్రమంలో ముచ్చు శ్రీను, ముప్పవరపు వేణు, ముచ్చు లక్ష్మీరాజ్యం, కల్లూరి శైలజ, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న దృశ్యం

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు: వలేటివారిపాలెం మండలం, చెర్లోపాలెం ఎస్‌సి కాలనీకి చెందిన 10 కుటుంబాల వారు నత్తా సింగయ్య, నత్తా రామారావు, కసుకుర్తి లక్ష్మీనారాయణ, లింగాబత్తిన మాల్యాద్రి, దాసరి సింగయ్య, పులి మోషే లు వైసిపి పార్టీకి రాజీనామా చేసి కందుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి పార్టీ అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నాగేశ్వరరావు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు.నాగేశ్వరావు మాట్లాడుతూ గత 5 సంవత్సరంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ లను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిందని అభివద్ధి పథకాలను అందించడం విఫలమైందని విమర్శించారు.

పార్టీ కండువా కప్పుతున్న ఇంటూరి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: మాజీ కార్పొరేటర్ 26వ డివిజన్ వైసిపి ఇన్‌ఛార్జ్ మల్లెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, 29వ డివిజన్‌కు చెందిన దయాకర్ ముదిరాజ్ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నివాసంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో శుక్రవారం టిడిపిలో చేరారు.నెల్లూరు రూరల్ లో ఇంకా అనేక డివిజన్ల నుంచి వైసిపి నుంచి టిడిపిలోకి చేరికలు ఉండబోతున్నాయనీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

ప్రజాశక్తి-వెంకటాచలం: నెల్లూరు వేదాయపాలెంలోని సోమిరెడ్డి కార్యాలయంలో శుక్రవారం మండలంలోని చౌటపాలెం పంచాయతీకి చెందిన వైసిపి కీలక నాయకులు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వీరికి సోమిరెడ్డి పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్: ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ (సిపిఎం) మండల జనరల్ బాడీ సమావేశం మనీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మతతత్వ పార్టీని, రాష్ట్రంలో నిరంకుశపాలను కొనసాగిస్తున్న వైసీపీలను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులని గెలిపించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ప్రతిపక్ష పార్టీలను బెదిరిస్తూ సిబిఐ, ఈడీలను ప్రయోగిస్తూ కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటుందన్నారు. మోడీ ప్రభుత్వాన్ని ఎదిరించినటువంటి ప్రతిపక్షాలపై కేసులు పెడుతూ, మతోన్మాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం దుర్మార్గమన్నారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే. పెంచల నరసయ్య, మండల కార్యదర్శి బి. మనోహర్, వెంకటేశ్వర్లు, రంగయ్య, యానాదిరెడ్డి, పాండు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్

పులి బలరామయ్య మృతి తీరనిలోటు

ప్రజాశక్తి-నెల్లూరు: కెవిపిఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది పులి బలరామయ్య మృతి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు అన్నారు..వారి మృతి పట్ల కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తుంది. ఆయన మృతికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నివాళులర్పిస్తు ,వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తుందని తెలిపారు.నివాళులర్పించిన వారిలో నేలపాటి రఘురామయ్య, తదితరులున్నారు.

చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ నివాళులు: ప్రముఖ న్యాయవాది పులిబలరామయ్య మృతి తీరనిలోటని చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా నాయకులు గుంజి దయాకర్, కటికాల వెంకటేశ్వర్లు తెలిపారు. బలరామయ్య భౌతికకాయాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

నెల్లూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పి.ఉమామహేశ్వరరెడ్డి, మాజీ కార్యదర్శి ఆర్.రోజారెడ్డి, ఎపిపిలు ఎన్.కనకాద్రి, చీర్ల మస్తానయ్య, న్యాయ వాది ఐ.రాజా, హైకోర్టు న్యాయవాది జివి నాగరాజారావు, తదితరులున్నారు.

ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ: రాష్ట్రంలో వైసిపి ప్రజావ్యతిరేక పాలనను వ్యతిరేకించి 16 నెలల అధికారాన్ని వదులుకొని తిరగబడ్డ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. రెండవ డివిజన్ అల్లిపురంలో శుక్రవారం రెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి ఆయన శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ప్రజాశక్తి, వెంకటాచలం: శుక్రవారం రోజు మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గారిని తిరుపతి పార్లమెంటు తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రరీ మర్యాదపూర్వకంగ కలిశారు. అనంతరం నాగరాజు సోమిరెడ్డి తో బేటి అయ్యాడు.అనంతరం ఈ సమావేశంలో వచ్చే నెలలో జరగబోయే ఎన్నికల్లో గ్రామాల్లో చెరువులు చెపట్టవలసిన ప్రచార కార్యక్రమాలు గురించి మరియు మ్మెదలగు పార్టీ కార్యక్రమాలు గురించి సోమిరెడ్డి ఆరాతీశారు..

రెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

ప్రజాశక్తి-గుడ్లూరు: మండలంలోని వరకంటిపాడు దగ్గర ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రెండు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్ల డ్రైవర్ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు.

ఇఫ్తార్ విందులో 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణంలోని పెద్ద మసీదులో ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. అంతకుముందు ముస్లిం సోదరులతో కలిసి దువా చేశారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు. అనంతరం ముస్లిం సోదరులను ఆప్యాయంగా పలకరిస్తూ స్వయంగా వడ్డించారు. కందుకూరు పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, పట్టణ ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు షేక్ సలాం, రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, ముస్లిం నాయకులు ఖలీల్, ఫిరోజ్, నజీర్, మున్నా, రూబి, ఫాజిల్, వలీ భాష, సుల్తాన్, కాలేషా, షాకీర్, గౌస్ బాషా, సుభాని, అబ్దుల్ రెహమాన్, బాషా, తదితరులు పాల్గొన్నారు.

విందులో ఇంటూరి నాగేశ్వరరావు

నాయకులను కలిసిన 'బుర్రా'

ప్రజాశక్తి-కందుకూరు

గుడ్లూరు మండలం పరకండపాడు లో వైసిపి సీనియర్ నాయుకులను శుక్రవారం కందుకూరు వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్ కలిశారు. అల్లం బసవయ్య, చెరుకూరి బ్రహ్మయ్య, వడ్లమూడి బ్రహ్మయ్య ను కందుకూరు నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ,నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.



బుర్రాను సన్మానిస్తున్న దృశ్యం

ఇండియా కూటమి

సర్వేపల్లి కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు: మండలంలో శుక్రవారం ఇండియా కూటమి సర్వేపల్లి కాంగ్రెస్ అభ్యర్థి పూల చంద్రశేఖర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సర్వేపల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి పూల చంద్రశేఖర్ మండపం పంచాయతీ కాటేపల్లి, ,మండపం, ఈదూరువారి పాలెం గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా పూల చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి పేద కుటుంబానికీ ప్రతినెలా ఒకటవ తేది 5 వేల రూపాయలు వంతున ఇస్తామన్నారు. రాష్ట్రానిక ప్రత్యేక హోదా కల్పిస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా ,ప్రతి రైతు కుటుంబానికీ 2 లక్షల రూపాలు రుణమాఫీ చేయడం చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ప్రతి ఇంటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఎన్నికల ప్రచారంలో ఈ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గద్దె కిశోర్, ఉప్పల మస్తానయ్య గౌడ్, సుబ్రహ్మణ్యం, శివయ్య, కార్యకర్తులు పాల్గొన్నారు.

జల రవాణాకు ప్రాధాన్యత పోర్టు

ప్రజాశక్తి-నెల్లూరు: భారతదేశంలో జల రవాణాలో అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుందని సిఒఒ రాజన్‌బాబు వెల్లడించారు. శుక్రవారం 61వ జాతీయ సముద్రయాన దినోత్సవం సందర్భంగా అదాని కృష్ణపట్నంపోర్ట్‌లో మెరైన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన విచ్చేసి మాట్లాడారు. జల రవాణాకు ప్రత్యేకత ప్రాధాన్యత కలిగి ఖండాంతరాలు దాటి జల మార్గం ద్వారా రవాణా నిర్వహించడంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ రవాణా జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా పర్యావరణానికి హానికలగకుండా సరుకు రవాణా జరుగుతుందని తెలిపారు. భారతదేశ షిప్పింగ్ పరిశ్రమను పునరుద్ధరించడంలో సహాయపడిన భారతీయ పారిశ్రామికవేత్తలను గౌరవించడానికి 1964లో జాతీయ సముద్రయాన దినోత్సవం స్థాపించ బడిందని తెలిపారు. మారిటైమ్ ఇండియా విజన్ 2030 ఒక్కొక్కటి 300 మిలియన్ టన్నులకు పైగా కార్గో సామర్థ్యం కలిగి ఉన్న మూడు మెగా మేజర్ ఓడరేవులను నిర్మించాలని, దేశంలో రవాణా చేసే భారతీయ కార్గో స్థాయిని 25 శాతం నుంచి 75 శాతానికి పెంచడం కూడా దీని లక్ష్యమన్నారు. కార్యక్రమంలో కెప్టెన్ రజిత్ గార్గ్, కెప్టెన్ సాహూ, జునీద్, గణేష్ శర్మ, రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి

సిపిఎం,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో

ప్రజాశక్తి-నెల్లూరు

స్వాతంత్ర సమరయోధులు, అంటరానితనానికి వ్యతిరేకంగా అస్పృశ్యత వ్యతిరే కంగా అలుపెరగని పోరాటంచేసిన యోధుడుబాబూ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం సిపిఎం, ప్రజాసంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వేదయపాలెంలోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల కృష్ణయ్య మాట్లాడుతూ దేశ ప్రథమ ఉప ప్రధానిగా, వ్యవసాయ, కార్మిక, గ్రామ అభివృద్ధి శాఖల మంత్రిగా బాబూ జగ్జీవన్ రామ్ పనిచేశారన్నారు.కార్యక్రమంలో సిఐటియు రూరల్ కార్యదర్శి కిన్నెర కుమార్, ఐద్వా రూరల్ కార్యదర్శి ఎస్‌కె షాహినా బేగం, ఆటో వర్కర్స్ రూరల్ కార్యదర్శి ఎం సుధాకర్, భవన నిర్మాణ కార్మిక సంఘం రూరల్ కార్యదర్శి కొండ ప్రసాద్, కె.వి.పి.ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు సుధీర్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మాలకొండయ్య, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు ఎస్.కె ఖలీల్ సిపిఎంశాఖ కార్యదర్శి ఎస్‌కె కాలేషా, ఎస్.కె షాన్ బాషా, మల్లెసింహగిరి సిపిఎం, కెవిపిఎస్, సిఐటియు, ఐద్వా తదితర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో

అణగారిన వర్గాల పెన్నిధి, భారత దేశ ఉప ప్రధానమంత్రి, పరిపాలనా దక్షుడు, బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, కుల వివక్షకు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడినటువంటి నాయకుడు అని కొనియాడారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు జి సుధీర్, శ్రీపతి వెంకయ్య మల్లె సింహగిరి, ధారా శివయ్య, నందిపాటి మాలకొండయ్య, కిన్నెర కుమార్, ఎం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో

నెల్లూరు నగరం వేదాయపాలెంలోని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నెల్లూరు జిల్లా చేతివత్తుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో వడ్డెర వత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గుంజి దయాకర్, చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. బాబూ జగ్జీవన్‌రామ్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు.కార్యక్రమంలో వడ్డెర వత్తిదారుల సంఘం జిల్లా నాయకులు బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు, అచ్చితిరుపాలు, హనుమంత్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-లింగసముద్రం

మండల కేంద్రమైన లింగసముద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి కా ో ్య క్ర వ ా న్ని నిర్వహించారు.ఆయన చిత్రపటానికి టిడిపి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య, అడపా కృష్ణ, అర్థాకుల చిన్న సత్యం, జంపాల శివ, కిలారి రమణయ్య, ఎలిపాటి పుల్లయ్య, ఉమ్మడిశెట్టి రాధాకృష్ణ, మైలా కేశవరావు, చిరుతోటి బాలకోటయ్య, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కందుకూరు

స్థానిక టీడీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు, ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి కందుకూరు నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు నివాళులర్పించారు.అనంతరం పట్టణంలోని చర్చి సెంటర్ వద్ద, జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దామా మల్లేశ్వరరావు, ముచ్చు శ్రీనివాసరావు, గోచిపాతల మోషే, చదలవాడ కొండయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -ఉలవపాడు

డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మండల పరిధిలోని వాడవాడల వేడుక ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భీమవరం గ్రామంలో చర్చి సెంటర్లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

డిగ్రీ కాలేజిలో

మండల కేంద్రమైన ఉలవపాడులో జివిఎస్‌ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి లక్ష్మీ సుధా రాణి అధ్యక్షత వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

స్వాతంత్ర సమరయోధుడు, అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాలు ఆచరణీయమని మాజీ మంత్రివర్యులు, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 10 డివిజన్ అరుంధతీయపాలెంలో దళితసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాబుజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జిఎం సుందరవల్లి ముఖ్య అతిథిగా పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.రామచంద్ర రెడ్డి, విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి విజయానంద్ కుమార్ బాబు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థను రద్దు చేయబోం..

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న ఆనం రామనారాయణరెడ్డి

రాష్ట్రంలో తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థుల ఎన్నికై ప్రభుత్వం ఏర్పాటు చేస్తే వలంటీర్లను ప్రభుత్వంలో భాగస్వాములుగా చేస్తామని ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని రవితేజ కళ్యాణ మండపంలో జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ఎన్నికల్లో విజయం సాధించి, ప్రభుత్వం ఏర్పాటు చేస్తే వలంటీర్ వ్యవస్థను ప్రభుత్వంలో భాగస్వామ్యం చేస్తామని తెలిపారు. ఇప్పటి వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి లాగా కూలీలు కన్నా హీనంగా చూశారని, తాము అధికారం చూడమని, వలంటీర్లను ప్రభుత్వంలో భాగస్వామ్యం చేస్తామన్నారు. దేశంలో భారత ప్రధానిగా ఉన్న నరేంద్ర మోడీ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు అందరూ కలిసి అందరి కలయికతో అక్రమ అరాచక పరిపాలనను పారద్రోలడానికి ఎన్నికల ఉమ్మడిగా ఏర్పాటు చేసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి అప్రజాస్వామికంగా, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి పరిపాలనను ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆనం రంగమయూర్ రెడ్డి, పరిశీలకులు బబ్లెట్ రమణ, టిడిపి నాయకులు తుమ్మల చంద్రారెడ్డి, చల్లా రవికుమార్ రెడ్డి, బజ్జిరెడ్డి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం

మాట్లాడుతున్న కాకర్ల సురేష్

ప్రజాశక్తి-సీతారామపురం : అభివృద్ధి, సంక్షేమాలు అనేవి తెలుగుదేశం పార్టీకి రెండు కళ్ళు లాంటివి అని ఉదయగిరి ఎంఎల్ఎ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని గుండుపల్లి, పప్పులేటిపల్లి పంచాయతీల్లో పల్లెపల్లెకు కాకర్ల కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 20యేళ్లుగా అహర్నిశలు వెళ్లి వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా స్థిరపడి సొంత ఊరికి సేవ చేయాలని దృక్పథంతో గత మూడు సంవత్సరాల క్రితం ఉదయగిరి ప్రాంతానికి వచ్చి కాకర్ల ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. మిగిలిన జీవితం మొత్తం ఉదయగిరి ప్రాంతానికి సేవ చేస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. టిడిపి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఎంఎల్ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకర్ల సురేష్‌కు రాజకీయాలు కేవలం సేవ చేయడానికి మాత్రమేనన్నారు. నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి 'విపిఆర్ ఫౌండేషన్' ద్వారా అందిస్తున్న సేవలు అసామాన్యమన్నారు. విపిఆర్ అమృత ధారా, విపిఆర్ విద్య, విపిఆర్ వైద్యం, విపిఆర్ వాత్సల్యం వంటి అనేక సేవల ద్వారా పేద ప్రజలను ఆదుకుంటున్నారని తెలియజేశారు. అదేవిధంగా కాకర్ల ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న తనకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి ఉదయగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15వేల చొప్పున నగదు జమ చేస్తామన్నారు. ఆడబిడ్డ నిధి నుంచి 18యేళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1500 అందిస్తామన్నారు. దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లను అందిస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. ప్రతి రైతుకు యేటా రూ.20వేల ఆర్థికసాయం చేస్తామన్నారు. ఇంటింటికి మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి రక్షిత తాగునీటి కొళాయి కనెక్షను అందించి, సుమారు 20లక్షల మంది యువతకు ఉపాధి కల్పించి, నిరుద్యోగులకు యువగళం నిధి నుంచి నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతిని అందజేస్తామన్నారు. పెన్షన్ రూ.4వేలు అందించి ఆదుకుంటామన్నారు. ఇలా అన్ని వర్గాల వారిని తెలుగుదేశం ప్రభుత్వం ఆదుకుంటుందని, కావున చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు సంక్షేమ అభివృద్ధి వైపుగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ కప్పు ప్రభాకర్ రాజు, మాజీ జెడ్పిటిసి కలివెల జ్యోతి, మాజీ ఎంపిపి కల్లూరి జనార్దన్ రెడ్డి, నేలటూరి అబ్రహం, మండల టిడిపి నాయకులు చింతల శ్రీనివాసులు, గాజులపల్లి చంద్రారెడ్డి, సర్పంచులు కొడవటికంటి భాగ్యమ్మ, కల్లూరి వెంకటరెడ్డి, ముత్తూరు వెంకటసుబ్బయ్య, ఆదయ్య, జనసేన నాయకులు భోగి నేని కాశీరావు, ఆలూరు రవీంద్ర, పాలిశెట్టి శ్రీనివాసులు, టిడిపి నాయకులు పిడుగు రమేష్, కలివేల బాలస్వామి, వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, జాషువా వెంకమ రాజు, కరుణాకర్, ఆలూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఎస్ఎ-2 పరీక్షలు

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో శనివారం నుంచి ఎస్ఎ- 2 పరీక్షలు జరుగనున్నట్లు ఎంఇఒ ఎం.బాలకృష్ణారెడ్డి, కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. 6వ తేదీ నుంచి 18వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. ఒకటి నుంచి 9వ తరగతి వరకు తరగతి వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.15 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు.

శ్రీ సాయి విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో జరిగిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం వారు విడుదల చేసిన డిగ్రీ మూడవ సెమిస్టర్ ఫలితాలలో ఎప్పటిలాగే శ్రీసాయి విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీ నగళ్ల శ్రీనివాస కిరణ్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థిని బి.సౌమ్య బిఎస్‌సి (ఎంపిసిఎస్) 9.63 మార్కులతో కావలి పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచి, శ్రీ సాయి కళాశాల ఖ్యాతిని మరోసారి నిలబెట్టిందన్నారు. అదేవిధంగా తమ కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన ఆణిముత్యాలు బి.వెంకట కౌశిక 9.57 (ఎంపిసిఎస్), వి. ప్రసన్న 9.49(ఎం.ఎస్.సి.ఎస్), జి.చెంచు పల్లవి 9.46(బికామ్), కె.దివ్య అమూల్య 9.34(ఎం.ఎస్.సి.ఎస్), వి.మాధవి 9.17 (ఎంపిసిఎస్), ఎస్.యమున 9.12 (ఎంపిసిఎస్), సిహెచ్.మాధురి 9.10(బికామ్), మరలి 9.06 (బిజడిసి) పొందారన్నారు. అలాగే తమ విద్యార్థులు మ్యాథమెటిక్స్‌లో 15మంది, ఎలక్ట్రానిక్స్‌లో నలుగురు, స్టాటిస్టిక్స్‌లో ఒకరు, బిజినెస్ స్టాటిస్టిక్స్‌లో 1, 75/75 మార్కులు సాధించి తమ కళాశాల ఖ్యాతిని ఇనుమడింపజేశారన్నారు. కళాశాలలో చదువుతోపాటు విద్యార్థులు జీవితంలో రాణించడానికి అవసరమైన సాఫ్ట్ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ నాలెడ్జ్ తాను పోటీ పరీక్షలను ఎదుర్కొనేందుకు కావాల్సిన మెళకువలను కూడా నేర్పిస్తామన్నారు. విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి తోడ్పడే క్రీడలను కూడా తమ కళాశాలలో ప్రోత్సహిస్తామని తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో జరిగిన వివిధ పోటీలలో గెలుపొందిన పతకాలు పొందారని అభినందించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి.మాలకొండయ్య, ప్రిన్సిపల్ షేక్.బీబావలి, అకాడమిక్ అడ్వైజర్ డాక్టర్ మంద సాంబశివయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నగదు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆత్మకూరు పట్టణం, రూరల్ మండలంలోని 12 మసీదులలో నమాజ్ చదివించే ఇమాములు, మౌజన్‌లకు ఆత్మకూరు బివిసెంటర్ బిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొమ్మిరెడ్డి తారకనాథరెడ్డి సహకారంతో శుక్రవారం 40 మందికి గౌరవ పారితోషకం అందజేశారు. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా ఉపవాస దీక్షలు కొనసాగిస్తూ అల్లా కృప అందరికి కలగాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులందరికీ ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వివిధ మసీదు పెద్దలు తారకనాథ రెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మసీదు ముతవల్లి షేక్ అహ్మద్, సెక్రటరీ ఎండి సాదిక్, హుస్సేన్, ఎస్‌కె ఇంతియాజ్, ఎండి మున్నా, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మండలం సోమారం పల్లి గ్రామానికి చెందిన చింతా వెంకట్రావుకు అనారోగ్యం బారిన పడి ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం సన్నిహితుల ద్వారా డాక్టర్ ప్రణీత్ కు తెలపడంతో డాక్టర్ విజయ ఫౌండేషన్ దొరసానమ్మ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ జి వెంకటేశ్వర్లు ప్రజావైద్యశాల అధినేత డాక్టర్ ప్రణీత్, ఎస్‌పిపి వైద్యులు డాక్టర్ సందీప్ సంయుక్తంగా చింతా వెంకట్రావుకు ఆర్థికసాయం అందజేశారు. చింతా వెంకట్రావు కుటుంబ సభ్యులు డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కుమార్, తోడేటి అశోక్ ఉన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులు

మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు : స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, భారత ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా శుక్రవారం ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి నియోజకవర్గ ఇన్‌ఛార్జులు బొద్దుకూరి మహేష్, తాటిపర్తి లక్ష్మయ్య మాదిగ మాట్లాడుతూ గొప్ప రాజకీయ నాయకుడు, పోరాట యోధుడు, సంఘసంస్కర్త అని కొనియాడారు. వెనుకబడిన సామాజిక వర్గం నుంచి వచ్చి భారత పార్లమెంట్‌లో 50 సంవత్సరాల పాటు వివిధ పదవులతో పాటు ఉపప్రధానిగా కూడా సేవాలందించారని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి సీనియర్ నాయకులు గడ్డం ఆదినారాయణ మాదిగ, అంకయ్య ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు నల్లిపోగు అడివయ్య మాదిగ, ఎంఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు వడ్లపల్లి రమణమ్మ మాదిగ, ఎంఆర్‌పిఎస్ మండల కన్వీనర్ నల్లిపోగు సుధీర్ మాదిగ, కోకన్వీనర్ విజయ్, మంద నరేంద్ర మాదిగ, ఎంఎస్‌పి నాయకులు కన్నెమరకల తిరుపతి, గుర్రాల పెంచలయ్య, మంద రవి, పల్లవాలు నవీన్, సిహెచ్ రామకృష్ణ, సిహెచ్ నాగరాజు, మండలంలోని యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో ఉదయగిరి ఎంఎల్ఎ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కప్ప ప్రభాకర్ రాజు, యూనిట్ ఇన్‌ఛార్జి వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, తెలుగు యువత అధ్యక్షులు చింతల శ్రీనివాసులు, మాజీ జెడ్‌పిటిసి కలివెల జ్యోతి, సీతారామపురం సర్పంచ్ కొడవటి కంటి భాగ్యమ్మ, గాజులపల్లి చంద్రారెడ్డి, పిడుగు రమేష్, కలివేల బాలస్వామి, ముత్తూరు వెంకటసుబ్బయ్య, సింగాల నాగేష్, ఇజ్రాయిల్, జాషువా, ప్రసన్నకుమార్, ఆలూరి శ్రీనివాసులు, బండి రవికుమార్ తదితరులున్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఒ తాజ్ మస్రూర్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టైపిస్ట్ శశికళాధర్ శర్మ, పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : వరికుంటపాడు మండల టిడిపి కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శుక్రవారం మండల

వరికుంటపాడులో..

కరీంనగర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం మండల కన్వీనర చంద్ర మధుసూదన్ రావు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నత కోసం శక్తి వంచన లేకుండా కృషి చేసిన జగ్జీవన్‌రామ్‌ను మరువలేమన్నారు. ఆయన అడుగుజాడలో నడిచి ప్రతి ఒక్కరూ ఆయనను గుర్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌సిసెల్ అధ్యక్షులు తాతపూడి లాబాన్, బిసిసెల్ అధ్యక్షులు కొండల్ యాదవ్, టిడిపి నాయకులు, బాల గురువారెడ్డి, శ్రీకాంత్ యాదవ్, తెల్లగొర్ల వెంకటయ్య, శివరామిరెడ్డి, మాలకొండ రాయుడు, నూనె ప్రసాద్, సుకుమార్, నందిపాటి ఆరోణ్, కొనిగిపో వెంగయ్య, డేవిడ్, నూతలపాటి వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయంలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఎంపిడిఒ తోట వెంకటకృష్ణ కుమారి పూలమాలవేసి నివాళులర్పించారు. మండలంలోని తూర్పు చన్నంపల్లి గ్రామంలో ఆదర్శ సేవా సంస్థ అధినేత బక్క ఆదయ్య జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను అరుంధతీయపాలెం సెంటర్‌లో దళిత, బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీ వర్గాలతో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎంఆర్‌పిఎస్ నాయకులు బకీర్ జాషువా మాట్లాడుతూ భారత దేశంలో ఆహార సంక్షోభం ఉన్నప్పుడు ధనవంతు క్రియాశీలక పాత్ర పోషించి ఇందిరాగాంధీ ప్రభుత్వంలో ఆహార సంక్షోభాన్ని నిర్మూలించి అనేక విషయాలు నేటి సమాజానికి తెలియజేస్తూ ప్రతిఒక్కరికీ ఆదర్శప్రాయులుగా నిలిచారన్నారు. కార్యక్రమంలో బెజవాడ బాల గురవయ్య, బెజవాడ నానాజీ, ఎద్దల మధు కిరణ్, నల్లిపోగు హజరత్, బడుగు, మైనార్టీ వర్గాల నాయకులు మతకాల నాగేంద్ర యాదవ్, పఠాన్ మొహిద్దీన్ ఖాన్, బాదుల్లా, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : అణగారిన వర్గాలకు అండగా నిలిచి సమసమాజ స్థాపనకు పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులు బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఎంపిపి మూలె పద్మజా వినయ్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మండల కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి ఏర్పాటుచేసిన జయంతి వేడుకలో ఆయన పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రతిఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూలె సుబ్బారెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ గడియాల్చి ఎస్దాని, ఎంపిటిసి తిరుపతయ్య కాకర్ల అబ్దుల్లా ఖాజా, ఎపిఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు నల్లిపోగు ప్రసాద్, వైసిపి నాయకులు రోజా, స్టూడియో పెంచలయ్య, సలీం, ఎస్‌సిసెల్ నాయకులు గడ్డం హజరత్తయ్య, ఉప్పుటూరి శ్రీను, ఇత్తడి రమణయ్య, గొల్లపల్లి శ్రీను, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : భారతదేశ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు శుక్రవారం కావలి పట్టణంలో పలు సంస్థలు, రాజకీయ పార్టీలు వేడుకగా నిర్వహించారు. మాదిగ ఉద్యోగుల సంఘం నాయకులు జాతీయ ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు మాదిగ, ఒ సుధాకర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు కొప్పర్తి కొండయ్య మాదిగ మాట్లాడారు. కార్యక్రమంలో రావినూతల చిన్న రాములు మాదిగ, నర్సయ్య, అక్కిలగుంట రాఘవులు మాదిగ, మాలకొండారెడ్డి, రమణయ్య మాదిగ, ఎంఎస్‌పి సీనియర్ నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, ఎంఎల్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌడిపేరు కొండయ్య మాదిగ, ఎంఎస్‌పి జిల్లా మహిళా నాయకులు గేరా జానకి మాల, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఆధ్వర్యంలో.. స్థానిక ఎం.ఎల్.ఎ. రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి నివాసంలో ఆయన ఆధ్వర్యంలో వైసిపి నాయకులు బాబూ జగ్జీవన్‌రాం 117వ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు జంపాని రాఘవులు, కనమర్లపూడి వెంకట నారాయణ, పందిటి కామరాజు, గంధం ప్రసన్నాంజ నేయులు, కందల శ్రీనివాసులు, కలికి శ్రీనివాసులు రెడ్డి, కొమరి రాజు, అక్కిలిగుంట మాల్యాద్రి, చేవూరు కిరణ్ కుమార్, గుడిపల్లి నారయ్య పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో.. బాబూ జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా శుక్రవారం కావలి టిడిపి కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. టిడిపి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్యా క్రిష్ణారెడ్డిలు జగ్జీవన్ రాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి నాయకులు డాక్టర్ ఏగూరు చంద్రశేఖర్, దావులూరు దేవకుమార్, అక్కిలిగుంట సూర్యప్రకాశరావు, చేవూరు ప్రసాద్, వల్లేరి వెంకట కిరణ్ కుమార్,కుల్లూరు అశ్విని పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం లోని ఆర్‌టిసి సెంటర్‌లో ఉన్న స్వాతంత్ర్య ఉద్యమ కారుడు బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాదిగ, ఉద్యోగస్తుల రాష్ట్ర అధ్యక్షులు పరుసు రమేష్, ఎంఆర్‌పిఎస్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, కొండయ్య, వ్యకాసం జిల్లా నాయకులు తాళ్లూరు మాల్యాద్రి, మహిళ సంఘ నాయకురాలు హేమ, జరుగుమల్లి విజయరత్నం, నరసింహరావు, లాయర్ కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

7న ప్రత్యేక వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు జన విజ్ఞాన వేదిక ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో ప్రతి రెండు నెలలకు ఒకసారి నిర్వహించే సుగర్ బిపి వైద్య శిబిరం 7వ తేదీ ఆదివారం వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు జెవివి మండల శాఖ తెలిపింది. ఈ వైద్య శిబిరం పట్టణంలోని షిరిడి సాయిరాం కళాశాలలో నిర్వహిస్తామన్నారు. వైద్య శిబిరం ఉదయం 7గంటల నుండి నిర్వహిస్తామని, కాబట్టి ఆత్మకూరు పరిసర ప్రాంతాల ప్రజలు ఇటువంటి తక్కువ ఖర్చుతో వైద్యాన్ని అందిపుచ్చుకోవాలని వారు కోరారు. ఈ వైద్య శిబిరంలో నెల్లూరు రామచంద్రారెడ్డి హాస్పిటల్ ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎమ్‌వి రమణయ్య సుగర్ బిపి వ్యాధులతో బాధపడే వారికి ప్రత్యేకమైన వైద్య పరీక్షలు చేసి అతి తక్కువ ఖర్చుతో సుగర్ టెస్ట్ రూ.25, ఇన్సూలిన్ ఒకటికి రూ.80, రెండు నెలలు సరిపడా అవసరమైన అందులో ఇస్తారని, వైద్యం కోసం వచ్చేవారు పాత చీటీలను తీసుకురావాలని తెలియజేశారు.

'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీకన్నబాబు ఆదేశాల మేరకు ఆత్మకూరు మండలం కనుపూరుపల్లి పంచాయతీలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచారు. టిడిపి అభ్యర్థులను ఆశీర్వదించి, టిడిపి ప్రభుత్వాన్ని నెలకొల్పేలా ప్రజలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి చంద్ర వెంకట సుబ్బానాయుడు, గ్రామ నాయకులు ముళ్లమూరి పెంచలయ్య, దామినేని పెంచలనరసింహులు, బొడ్డు పెంచలరావు, ధనాల పెంచలనాయుడు, వట్టిగుంట గిరిబాబు, ఈగ అదెయ్య, కటారి చిన పెంచలయ్య, చిట్టేటి చిన హాజరతయ్య, ధనాల నరసింహులు, ముత్తంగి బుజ్జయ్య, ధనల మహేష్, వట్టిగుంట శివరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం కృష్ణంరాజుపల్లి, కొండాయపాలెం గ్రామాలలో ప్రతి ఇంటికి తిరిగి బాబు గ్యారెంటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఊరు వాడలా ప్రతి ఇంటికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కాగానే వచ్చే వివిధ సంక్షేమ పథకాలను వివరించి రాష్ట్ర అభివృద్ధికి టిడిపి ఎంత అవసరమో గుర్తు చేశారు. మహిళాభివృద్ధికి, నిరుద్యోగులకు, రైతన్నలకు, వృద్ధులకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసే దిశగా ప్రణాళికలు రూపొందించామంటూ వారు తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి రావెల నాగేంద్ర, టిడిపి సీనియర్ నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు, చంద్ర వెంకయ్య, పోక మహేష్, తెలుగు యువత లక్ష్మీనారాయణ, ఎస్‌సిసెల్ అధ్యక్షులు తాతపూడి లాబాన్, టిడిపి నాయకులు పందిటి శ్రీనివాసులు, భూషయ్య, నారాయణ, కె.వెంగయ్య, నందిపాటి ఆరోను, సుకుమార్, నూనె ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా ఓటుహక్కును వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ హరినారాయణన్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్(చేజర్ల)

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.హరినారాయణన్

భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవడం ప్రతిఒక్కరీ బాధ్యత అని, దానిని గుర్తెరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరినారాయణన్ పిలుపునిచ్చారు. శుక్రవారం చేజర్ల మండలంలో కలెక్టర్ పర్యటించారు. చేజర్ల ఎస్‌టి కాలనీలో నిర్వహించిన ఓటర్ల చైతన్యపరిచే కార్యక్రమం (స్వీప్)లో పాల్గొని గిరిజనులకు ఓటుహక్కు ప్రాధాన్యత, వినియోగించుకోవాల్సిన ఆవశ్యకతపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా పౌరులందరికీ ఓటుహక్కు ఒకేసారి కల్పించబడలేదని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అంబేద్కర్ ప్రజలందరికీ అందించిన రాజ్యాంగంలో కుల మతాలకు అతీతంగా 18యేళ్లు దాటిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించినట్లు తెలిపారు. ఎంతోమంది త్యాగధనుల ఫలితంగా లభించిన స్వాతంత్ర్య భారతావనిలో రాజ్యాంగం ప్రసాదించిన గొప్ప ఆయుధం ఓటు అని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రతిఒక్కరూ తమ ఓటుహక్కును వినియోగించుకోవడం కనీస బాధ్యతగా భావించాలన్నారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తమ ఓటుహక్కును వినియోగించుకుని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో వెనుకబడిన ప్రాంతాల్లో ఓటర్లను చైతన్యపరిచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వృద్ధులు, వికలాంగులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. బూత్‌లెవల్ అధికారులు ప్రతి ఇంటికి వచ్చి పోలింగ్ కేంద్రం ఎక్కడ ఉందో తెలుపుతారని, ఓటరు స్లిప్ అందజేస్తారని తెలిపారు. ఎండవేడిమి నుంచి ఇబ్బందులు లేకుండా టెంట్లు, కుర్చీలు, మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. అలాగే ఇంకా ఓటరుగా నమోదు కాని 18 సంవత్సరాలు నిండిన వారు 14లోగా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ప్రతిఒక్కరూ తమ విలువైన ఓటును స్వేచ్ఛగా, నిజాయితీగా, నిర్భయంగా వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్‌డిఒ కె.మధులత తదితరులున్నారు.

బోడిపాడు గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో తనిఖీ

చేజర్ల మండలం బోడిపాడు ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ హరినారాయణన్ పరిశీలించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు వేసే విధంగా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రంలో గతంలో జరిగిన సంఘటనలు, చేపట్టిన, చేపట్టాల్సిన ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారి మధులతను అడిగి తెలుసుకున్నారు. సమస్యాత్మక కేంద్రాల పరిధిలోని ఓటర్లందరూ భయం లేకుండా స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించాలని సూచించారు. అనంతరం ఓటర్లతో మాట్లాడి వారి ఓటు ఎక్కడ ఉంది, గతంలో ఎక్కడ వేశారు మొదలైన వివరాలను అడిగి తెలుసుకుని, స్వచ్ఛందంగా, స్వేచ్ఛగా తమ ఓటు వినియోగించుకోవాలని వారికి సూచించారు. కలెక్టర్‌వెంట ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మధులత, పోలీస్ ఇన్‌స్పెక్టర్, తహశీల్దార్, ఎమ్‌డిఒ, స్థానిక అధికారులు, బిఎల్‌ఒలు ఉన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

- మట్ల బ్రదర్స్‌కు అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి

నీరు పట్టుకుంటున్న గ్రామస్తులు

ఎస్‌టి కాలనీలో ప్రధానమైన తాగునీటి సమస్యను తీరుస్తున్న మట్ల బ్రదర్స్ రామయ్య, లక్ష్మయ్యలను గుర్తుపెట్టుకుంటామని కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని ఎస్‌టి కాలనీలో నివాసం ఉంటున్న కుటుంబాలు ప్రధానమైన తాగునీటి ఎద్దడితో ప్రతేడాది అల్లాడుతున్నామని, ఈ ఏడాది కూడా రంజాన్ మాసంలో అధికంగా నీటి ఎద్దడి ఏర్పడిందని, అధికారులు ఎవరు పట్టించుకోలేదని మట్ల బ్రదర్ రామయ్య, లక్ష్మయ్యలను అడిగామన్నారు. వారు వెంటనే మా కాలనీకి వారి సొంత నిధులతో ట్రాక్టర్‌తో నీటిని ఏర్పాటు చేశారని తెలిపారు. ఇలాంటి వ్యక్తులను మరువబోమని, వారికి ఈ కాలనీ వాసులు అండగా ఉంటారని ఇలాంటి వ్యక్తులను నాయకులు ఈ కాలనీవాసులు కోరుకుంటున్నారని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మట్ల బ్రదర్స్ మాట్లాడుతూ తమ వంతుగా తోచినంత ప్రజల సమస్యలను తిరుస్తున్నామని ఇంకా ప్రజలు రంజాన్ మాసంలో నీటి సమస్యలను ఎదుర్కొంటున్న ఇబ్బందులు తమ వద్దకు వచ్చి వారి ఆవేదన వెళ్లబుచ్చడంతో వెంటనే చెల్లించి నీటి ట్యాంకర్లతో తాగునీటిని అందిస్తున్నా మన్నారు. ప్రస్తుత ఎండలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు కాలనీ వాసులకు నీటిని అందించాలన్నారు. ఇప్పటికే తమ సొంత నిధులతో పట్టణంలో పలు వీధుల్లో నీటి సర ఫరా చేస్తున్నామని, ఇంకా మరికొందరు నీటి ఎద్దడితో అల్లాడుతున్న వారికి అండగా నిలవాలని కోరారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-సంగం : మండల కేంద్రంలోని స్థానిక ఆంజనేయస్వామి గుడి ప్రాంతంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం ఎపి ఉపాధ్యాయ సంఘం నాయకులు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎపి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అపాస్ నాయకులు సురేంద్ర రెడ్డి, ప్రభాకర్, నారాయణ, వెంకటేశ్వర్లు, వేణు గోపాల్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

నేత్రదాత రమణమ్మకు నివాళులు



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం ఉదయగిరి రోడ్డులోని కరెంట్ పవర్ సబ్ స్టేషన్ సమీపంలో ఆంజనేయ స్వామి విగ్రహం వీధిలో నివాస ముంటున్న గాలి రమణమ్మ అనే (90) సంవత్సరాల మహిళ మరణించగా ఆమె కుమారులు శ్రీనివాసులు, ప్రసాదరావులు ఆమె నేత్రాలను దానం చేశారు. ఈ సందర్భంగా ఆమె పెద్ద కుమారులు, ప్రజా సైన్స్ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జివికె మెమోరియల్ ట్రస్ట్, కోశాధికారి గాలి శ్రీనివాసులు మాట్లాడుతూ తమ తల్లి కోరిక ప్రకారం ఆమె మరణానంతరం ఆమె నేత్రాలను దానం చేశామన్నారు. కండ్లను కాటికి పంపకుండా మరోఇద్దరు అంధులకు చూపు కల్పించవచ్చన్నారు. రెడ్‌క్రాస్ చైర్మన్ రవిప్రకాష్ మాట్లాడుతూ ఇది కావలి రెడ్‌క్రాస్ ద్వారా జరిగిన 132వ నేత్రదానమని తెలిపారు. మోడ్రన్ కంటి ఆసుపత్రి సిబ్బంది ఆమె కార్నియాలను సేకరించారు. రమణమ్మకు పలువురు రెడ్ క్రాస్, జన విజ్ఞాన వేదిక సభ్యులు నివాళులర్పించారు.

వేసవిలో జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ జారీ చేసిన సమాచారం మేరకు ఏప్రిల్ నుండి జూన్ వరకు 3నెలలపాటు ఎండతాపం విపరీతంగా ఉంటుందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తహశీల్దార్ నెహ్రూ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారము ప్రజలు సాధ్యమైనంత మేరకు చల్లని ప్రదేశాల్లో ఉండాలని, వీలైనంత వరకు కాటన్ దుస్తులు ధరించాలని, మధ్యాహ్నం 12 నుండి సాయంత్రం 3 గంటల మధ్య ఎండలో తిరగకుండా అవసరమైతేనే ఇంటి నుండి బయట రావాలన్నారు. లేని పక్షంలో ఇంటి వద్దనే ఉండి ఎండ ప్రభావము నుండి రక్షణ పొందాలన్నారు. విపత్తు నిర్వహణ శాఖ జారీ చేసిన హెచ్చరికలతో ఎండ తీవ్రత తగ్గే వరకు తగు జాగ్రత్తలు పాటించవలసిందిగా ప్రజలని మండల ప్రజలను ఆయన కోరారు.

సిద్ధం సభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-కావలి : బస్సు యాత్ర జిల్లాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 6వ తేదీ శనివారం కావలిలో "మేమంతా సిద్ధం" సభకు విచ్చేయచున్న సందర్భంగా అందరూ పాల్గొన్ని సభను జయప్రదం చేయాలని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి కోరారు. సిఎం వైఎస్ జగన్ రాకను పురస్కరించుకుని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి నివాసంలో శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. 6వ తేదీ కావలికి సిఎం వైఎస్ జగన్ విచ్చేస్తున్న క్రమంలో మేమంతా సిద్ధం పేరుతో కావలి బైపాస్ వద్ద ఉన్న వెంగాయగారిపాలెం సమీపంలో విశాలమైన స్థలంలో సభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజాశీస్సులు పొందుకోవడంతో పాటు చేసిన మేలును ప్రజలకు వివరించేందుకు జనం మధ్యకు వస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని నిండు మనస్సుతో ఆదరించి ఆశీర్వదించేందుకు లక్ష యాభై వేలు పై చిలుకు మంది ఈ సభకు విచ్చేస్తున్నారని ఆయన తెలియజేశారు. ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నో బృహత్తరమైన సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. మంచి చేసిన ముఖ్యమంత్రిని ఆదరించేందుకు అక్కచెల్లెమ్మలతో పాటు అన్ని వర్గాల ప్రజలు సిఎం రాక కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : జగన్‌మోహన్ రెడ్డి తలపెట్టిన మేమంతా సిద్ధం కార్యక్రమానికి నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ కావలిలో శనివారం జరిగే మేమంతా సిద్ధం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నియోజకవర్గ వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారన్నారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నుండి కార్యక్రమానికి వచ్చేందుకు ప్రజల కోసం 169 బస్సులు ఏర్పాటు చేసినట్లు చేశారని తెలిపారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : కావలి సమీపంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించే మేమంతా సిద్ధం సభను విజయవంతం చేయాలని మండలం సచివాలయం కోఆర్డినేటర్ అక్కల రెడ్డి అంకిరెడ్డి శుక్రవారం తెలిపారు. మేమంతా సిద్ధం సభకు 25 బస్సుల్లో 2వేలమందికి పైగా వెళ్తున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఈ సభ జరుగుతుందని మండలంలోని మండల అధ్యక్షులు, వైసిపి నాయకులు, మండల సచివాలయ కోఆర్డినేటర్లు, గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, గృహసారథులు, అభిమానులు, కార్యకర్తలు, పాల్గొనాలని ఆయన తెలియజేశారు.

CHANGE OF NAME

I, MALISETTY MADHU(Old Name) son of SIDDAIAH MALISETTY Resident of 26-9-224/2, Bhaktavatsala Nagar, Near Masid, Nellore, SPSR Nellore Dist, A.P. hereby declare that I have changed my name as **MADHU MALLISETTY** (New Name) hereafter call all purpose in future.

BEFORE THE HON'BLE VII TH FAMILY COURT, CHENNAI

H.M.O.P. No. 129 of 2023

Mr. Dontu Chandra Sekhar, M/49 Yrs., S/o. Donthu Srinivasulu, No. 17 & 18, Flat B4, Venus Flats, 2nd Floor, Meenakshi Nagar, Nesapakkam, Chennai - 600 078. ... Petitioner

Mrs. Meda Meenakshi, F/44 Yrs., W/o. Krishnamoorthy ... Respondent

To

MEDA MEENAKSHI, F/44 Yrs.,
W/o. Krishnamoorthy
No. 351, Buja Buja Nellore,
Ayyappan Kudi, Nellore District.

Please take notice that on **20-02-2024** the Hon'ble VII Additional Family Court, Chennai was pleased to order notice to you through paper publication retunable by 15.04.2024. Kindly take notice and make yourself convenient to appear before the said Hon'ble Court on 15.04.2024 at 10.30 am in person failing which the matter will be decided in your absence without further notice to you.

Mr. DONTU CHANDRA SEKHAR
Petitioner / Party-in-person

In the court of the Hon'ble VIII Addl. District Judge, Vijayawada
I.A. No. 311/2023 in O.S.No. 349/2015

Between
Paruchuri Mohan Krishna .... Plaintiff
and
Krapa Kumar Prasad and others
..... **Defendants**

3rd Defendent :
Krapa Kranthi @ Kranthi Kumari W/o Late Kumar Prasad D/o C.a. Samatha Rao, Hindu, 61 years, House Wife, D.No. 1-17-56, Nawabpet, Nellur Town, Nellur District.
.... Defendent 3

6th Respondent :
Smt. Kakumanu Gayatri, W/o Srinivasa Rao, Hindu, aged about 55 years, R/o Gujanagulla, 1st Lane, Guntur Dist.
.... Defendent 6

7th Respondent :
Smt Bethapudi Seshu Kumari, W/o Krishna Rao, Hindu, aged 53 years, R/o Sivalayam bazar, Pedakakani, Guntur District.
.... Defendent 7

పై నెంబరు ఐ.ఎ.లో పైన చెప్పబడిన డిఫెండెంట్-3, డిఫెండెంట్6, డిఫెండెంట్7లు హాజరు నిమిత్తం ది.15-4-2024 తేదీన వాయిదా వేసియున్నారు. కావున మీరందరు ఆ రోజున ఉదయం 10-30 గం.లకు పై కోర్టుకు హాజరై ఆక్షేపణలు వున్నచో తెలుపుకొనవలెను. లేనిచో మీ పరోక్షము నందు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

విజయవాడ.
తేది : 6-4-2024

ఎం.వి.వెంకటేశ్వరరావు,
డిఫెండెంట్ తరపున అడ్వకేట్,
సెల్ : **9391626297.**

30వ వార్డులో వైసిపి ప్రచారం

ప్రజాశక్తి-కావలి

స్థానిక 30వ వార్డులో వైసిపి తరఫున ప్రచారంలో వార్డు ఇన్‌ఛార్జి కనమర్లపూడి వెంకట నారాయణ, బొగ్గరపు శ్రీనివాసులు, పచ్చిపులుసు నాగేశ్వరరావు వార్డు కన్వీనర్లు ఇడిముక్కల శ్రీధర్, బెల్లంకొండ లక్ష్మి, వార్డు కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు. ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డికి, పార్లమెంటు సభ్యులుగా నిలబడుతున్న విజయసాయి రెడ్డిలను ఆశీర్వదించాలన్నారు.

'ఆర్ఎస్ఆర్'లో వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 16వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా విక్రమ సింహపురి యూనివర్సిటీ నెల్లూరు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎం సుందరవల్లి, గెస్ట్ ఆఫ్ హానర్స్‌గా డాక్టర్ సి.హెచ్ ప్రదీప్ రెడ్డి, డీన్ ఆఫ్ విఐటి అమరావతి, అనురాధ తోట, సిఇఒ ది బ్లాక్ బగ్స్ ఇంజనీర్స్ ప్రయివేట్ లిమిటెడ్ హైదరాబాద్ వారు పాల్గొన్నారని తెలిపారు. ప్రిన్సిపల్ ప్రస్తుత అకడమిక్ ఇయర్ రిపోర్టును ప్రజెంట్ చేశారు. ప్లేస్‌మెంట్ అధికారి ప్లేస్‌మెంట్ రిపోర్టు ప్రజెంట్ చేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ బీటెక్ విద్యార్థిని, విద్యార్థులకు దేశంలో గానీ విదేశాలలో గానీ వారికి ఉన్న ఉద్యోగ అవకాశాలు, ఉన్నత విద్యలో ఉన్న అవకాశాలు, సాంకేతిక విద్యలో ఉన్న పరిశోధన కేంద్రాలు గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. అన్ని బ్రాంచీలలో తరగతి వైస్ ప్రధమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొందిన ప్రస్తుత విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి ఆర్ వి రమణారెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులు

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ మేరకు నెల్లూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డితో కలిసి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులర్పించారు.కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, పార్టీ రూరల్ పరిశీలికలు మల్లు సుధాకర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బద్దేపూడి రవీంద్ర, పోట్లూరు జయవర్ధన్, షేక్. నవాబ్ జాన్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరికలు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం నాగులవరం పంచాయతీ, విశ్వనాథరావు పేట పంచాయతీ, కప్పరాళ్ల తిప్ప, బోగోలు గ్రామాల నుండి సుమారు 100మందికి పైగా వైసిపి నాయకులను టిడిపిలో చేరారు. టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కావ్య కృష్ణారెడ్డి, బీద రవిచంద్ర మాట్లాడుతూ నూతనంగా పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పమిడి రవికుమార్, వేణుగోపాల్ రెడ్డి, సుధీర్ బాబు, ఎల్ మాధవరావు, రాయి విజయ్ యాదవ్, పార్టీలో చేరిన సుధాకర్ యాదవ్, పేట శ్రీధర్, చెంచయ్య, పెండ్లి రాజేష్, రమేష్ రెడ్డి, నాగులవరం గ్రామస్తులు, కపరాలతిప్ప గ్రామస్తులు, మాజీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ఆనం రామ నారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సమక్షంలో మండలం గౌరవరం సర్పంచ్ శాఖమూరి సుబ్బారావు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా గౌరవరంలోని ఇంటూరు నాగేశ్వరరావు, 50మందికి పైగా తెలుగుదేశం పార్టీలో చేరారు. సర్పంచ్ మాట్లాడుతూ వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వం అని, టిడిపి అభ్యర్థులు రామ నారాయణరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుస్తారని ఆయన తెలిపారు.

ప్రజాశక్తి అనంతసాగరం : ఎన్నికల సమయం దగ్గర పడే కొద్దీ మండలంపై ప్రత్యేక దృష్టి సారించి వలసలపై ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి వేగం పెంచారు. మండలంలోని అగ్రహారం, గౌరవరం, సోమశిల, అనంతసాగరం గ్రామాల నుంచి వైసిపి నాయకులు, సర్పంచులు, ఎంపిటిసిలు ఆనం సమక్షంలో తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం జరిగే ప్రజాగళం సభకు మరిన్ని చేరికలు ఉండే అవకాశం ఉంది.

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం 28వ వార్డుకు చెందిన వైసిపి అధికార ప్రతినిధి, వైసిపి వీరాభిమాని గంగు చంద్రశేఖర్ వైసిపిని వీడి శుక్రవారం టిడిపిలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి టిడిపి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కావలి టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, మధుబాబు నాయుడు, రాజ్‌కుమార్ చౌదరి, మెట్టుకూరి అమర్‌జీవిరెడ్డిరెడ్డి, శివ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి: కావలి టిడిపి మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ అధ్యర్యంలో శుక్రవారం వెంకటేశ్వపురం, లక్ష్మీపురం, ఆదినారాయణపురం గ్రామాలకు చెందిన 76 కుటుంబాలకు చెందిన వారు టిడిపిలో చేరారు. ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి సమక్షంలో ముసునూరు కార్యాలయంలో వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం తీసుకున్నారు. జగన్ ప్రభుత్వ దోపిడీ విధానాలు, ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి అరాచకాలపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని టిడిపి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. అన్ని విధాలుగా అండగా ఉంటానని అధికారంలోకి వచ్చాక ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని కావ్య హామీనిచ్చారు.

'కోవూరు' అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

కోవూరు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని కోవూరు టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కుడితిపాళెం, రాముడుపాలెం, కొరుటూరు గ్రామాల్లో టిడిపి మండల అధ్యక్షులు వీరేంద్ర చౌదరి ఆధ్వర్యంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆమెకు మేళతాళాలతో, ఘజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ఆశీస్సులతో కూటమితో కోవూరు నియోజకవర్గంలో పోటీ చేస్తున్నానని, ఎంపి ఓటు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, ఎంఎల్‌ఎ ఓటు తనకు వేసి గెలిపించాలని ఆమె కోరారు. మండలంలోని ప్రతి పల్లెను, పట్టణాల్లాగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె తెలిపారు. కార్యక్రమంలో పొన్నబోయిన చెంచు కిషోర్‌బాబు యాదవ్, దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, బొద్దుకూరు సుధాకర్ రెడ్డి, బిసిసెల్ మండల అధ్యక్షులు బండ్ల మల్లికార్జున్ గౌడ్, బండ్ల ఉదయ్ కుమార్ గౌడ్, తదితర టిడిపి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఉదయగిరి' అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి-సీతారామపురం

ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌కు ఓటు వేసి ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఒగూరువాండ్లపల్లి గ్రామానికి చెందిన జనసేన నాయకులు గంధం వెంకటయ్య తెలిపారు. శుక్రవారం ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మద్దతును ప్రకటించారు. సీతారామపురం మండలంలో జనసేన తరఫున పర్యటించి టిడిపి విజయానికి కృషి చేస్తానని, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును చేసుకుని రాష్ట్ర అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. రాజకీయాల్లోకి రాకముందే ఎన్నో సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరైన వ్యక్తులు టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్‌ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌లను గెలిపించుకుని ఉదయగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.

ఎన్‌జిఒ అసోసియేషన్ ఆధ్వర్యంలో
ఆత్మీయ సన్మాన కార్యక్రమం

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని ఎపిఎన్‌జిఒస్ అసోసియేషన్ భవనంలో బాబూజగ్జీవన్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆత్మీయ సన్మాన కార్త్రక్రమం నిర్వహించారు. ఏన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా కే వీ శివారెడ్డి , ఎపిఎన్‌జిజిఒస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తమ నాయుడు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు, బండారుపల్లి వెంకటేశ్వర్లు ,నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికై మొట్టమొదటగా నగరానికి విచ్చేసిన సందర్భంగా శుక్రవారం ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు మాట్లాడుతూ షుమారు 22 సంవత్సరాలనుండి కాంట్రాక్ట్ వ్యవస్థలో ఉద్యోగం చేస్తూ ఈ నెల 1 వ తేదినుండి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ ఉద్యోగులుగా ప్రభుత్వంచే ఉత్తర్వులు తెప్పించి వారి కుటుంబాలలో వెలుగులు నింపామన్నారు. ఇంకా కూడా కొంతమంది 1207 జీఓలో ఉన్న వారు మిగతా వారిని సైతం రాష్ట్ర ప్రభుత్వఅధికారులతో మాట్లాడి రెగ్యులరైజ్ చేయించే బాధ్యత ఏ పీ యన్ జీ జీ ఓస్ అసోసియేషన్ తీసుకొంటూందన్నారు. అదేవిధంగా రాష్ట్రములోని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రావలసిన ఆర్థికపరమైన బకాయిలలో ఏపిజియుల్ఐ,జీపీఎఫ్ ఉద్యోగుల ఖాతాలలో జమ చేయించామన్నారు. పెండింగ్ లో ఉన్న బకాయిలు అన్ని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరామన్నారు. రెగ్యులర్ అయిన మూడు కేడర్ లకు సంబంధించిన షుమారు 109 మందికి (హెల్త్ అసిస్టెంట్లు,ఫార్మాసిస్టులు,ల్యాబ్ టెక్నీషియన్లు) రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఆద్వర్యములో ఏ పీ యన్ జీ జీ ఓస్ అసోసియేషన్ సభ్యత్వం అందజేశారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర నాయకులు జగదీశ్వర రావు,జానకి,తులసీరత్నం,సుబ్బారెడ్డి, రంజిత్ కుమార్,నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు,కార్యదర్శి నాయుడు వెంకటస్వామి,జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంజనేయవర్మ, జి.రామకృష్ణ, మధు, కృష్ణంరాజు, శ్రీధర్, కృష్ణకుమార్, రాజేంద్ర ప్రసాద్, విజయ కుమార్, ఎల్ పెంచలయ్య, సువర్ణ మహిళా చైర్పర్సన్ చిన్నమ్మ రాష్ట్ర వైస్ చైర్ పర్సన్ స్వర్ణలత నెల్లూరు నగర అధ్యక్ష కార్యదర్శులు రామ కష్ణా రెడ్డి,మార్కండేయులు, జిల్లాలోని అన్ని తాలూకాల అధ్యక్ష కార్యదర్శులు పెద్ద సంఖ్యలో అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కావలి

కావలి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డిని, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిని గెలిపించాలని శుక్రవారం నాయకులు వెంకటరెడ్డి, పద్మావతీశ్రీదేవి, పాపనబోయిన సురేష్, మూగా సురేష్, శివా, వెంకటేశ్వర్లు కలసి 7వ వార్డ్‌లో ఇంటింటికి ప్రచారం చేశారు. చంద్రబాబు 6 గ్యారెంటీలు, యువతకు ఉపాధి, పెన్షన్ల గురించి ఇంటింటి ప్రచారంలో అవగాహన కల్పించారు.

ప్రజాశక్తి-కావలి : 11వ వార్డులో శుక్రవారం టిడిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎంఎల్‌ఎ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి, నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు, జనసేన ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్, తదితర నాయకులు గడపగడపకు తిరిగి ఓట్లు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి, కావ్య లకు మహిళలు హారతులతో గజమాలలతో ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన రోజునుంచి ఆర్‌టిసిలో మహిళలకు ఫ్రీ, నెలనెలా రూ.1500 ఆడబిడ్డ నిధి, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, బిడ్డలను చదివించే తల్లులకు ఎంత మంది బిడ్డలుంటే అంతమందికి రూ.15వేల వంతున తల్లికి వందనం పేరుతో అందజేత ఎలా ఎన్నో ప్రయోజనాలు అందిస్తామని అభ్యర్థులు వెల్లడించారు.

దర్గాలో చోరీ

ప్రజాశక్తి-వెంకటాచలం

వెంకటాచలం పంచాయతీ కసుమూరు క్రాస్ రోడ్ సమీపంలో కనుపురు చెరువు పక్కనే ఉన్న మస్తాన్ వలి నిషాన్ దర్గాలో గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి చోరీకి పాల్పడ్డారు. దర్గా లోపల ఉన్న హుండీని తెరవలేదని అందులో భారీగానే నగదు ఉండవచ్చు అని దర్గా ముజావర్ చాన్ భాష వెంకటాచలం పోలీసులకు పేరు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 33వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ నుంచి 30 కుటుంబాలు రూరల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో చేరారు. ఆ డివిజన్లోని వెంగల్ రావు నగర్ ఏ బ్లాక్ ప్రాంతానికి చెందిన 30 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆహ్వానించారు.